క్లుప్తంగా

భూముల రీసర్వేకు సహకరించాలి

ముండ్లమూరు: గ్రామాల్లో జరుగుతున్న భూముల రీసర్వేకి రైతులు సహకరించాలని తహసీల్దార్ ఎండీ నయీమ్ అహ్మద్ అన్నారు. మండలంలోని చిన ఉల్లగల్లులో సోమవారం రీసర్వేపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీసర్వే సమయంలో రైతులు తమ వద్ద ఆధారాలను సర్వే బృందాలకు చూపాలన్నారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే ముందుగానే తెలియజేయాలన్నారు. రీసర్వే డీటీ రవికాంత్, వీఆర్వో రమణ, సర్వేయర్ సుబ్బారావు పాల్గొన్నారు.

మహిళా పోలీసులు బాధ్యతగా పని చేయాలి

ముండ్లమూరు: విధి నిర్వహణలో మహిళా పోలీసులు బాధ్యతగా పనిచేయాలని ఎస్ఐ ఎల్.సంపత్‌కుమార్ కోరారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో సోమవారం మహిళా పోలీసులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అనుమానిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండి వారి సమాచారం సకాలంలో అందించాలన్నారు. ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించాలన్నారు. మహిళలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. బెల్టు షాపులు నిర్వహిస్తే తక్షణమే తెలియజేయాలని సూచించారు.

సదరం స్లాట్ బుక్ చేసుకోండి

పుల్లలచెరువు: ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించి సదరం స్లాట్ బుకింగ్‌కు అనుమతివ్వడం జరిగిందని, అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో రాజ్యలక్ష్మి సూచించారు. ఆ మేరకు సోమవారం ప్రకటన విడుదల చేశారు. గ్రామ సచివాలయాల్లోగానీ.. మీ సేవా కేంద్రాల్లోగానీ స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు.

కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సాయం

కంభం: రోడ్డు ప్రమాదంలో గాయపడిన కార్మికుడి కుటుంబానికి భవన నిర్మాణ కార్మికులు రూ.67 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ నెల 2వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో పట్టణానికి చెందిన చెన్నయ్య మేస్త్రీకి గాయాలయ్యాయి. ఈ నేపథ్యంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం బాధిత కుటుంబానికి నగదు అందజేశారు. కార్యక్రమంలో రోశయ్య పాల్గొన్నారు.

రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

పుల్లలచెరువు: ఇప్పటి వరకు రైతు భరోసా డబ్బులు పడని వారు, కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు వైఎస్సార్ రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి సుధీర్ బాబు తెలిపారు. పొలం ఉన్న పరిధిలోని రైతు భరోసా కేంద్రానికి వెళ్లి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆధార్‌కార్డు, పొలం ఓబీ జెరాక్సు, బ్యాంకు అకౌంట్ జెరాక్సు, మొబైల్ నంబర్‌తో వెళ్లి దరఖాస్తు చేసుకోవాలని ఏవో సూచించారు.

క్రైస్తవుల అభ్యున్నతికి కృషి



రంజిత్‌కుమార్‌ను సన్మానిస్తున్న పాస్టర్లు

గిద్దలూరు రూరల్: క్రైస్తవుల అభ్యున్నతి కోసం తన శక్తికి మించి కృషి చేస్తానని వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోన రంజిత్‌కుమార్ అన్నారు. డివైన్ పాస్టర్స్ ఆధ్వర్యంలో నగర పంచాయతీ పరిధిలోని అర్బన్ కాలనీలో కల్వరి ప్రసన్న చర్చి ఆవరణలో గోన రంజిత్‌కుమార్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన్ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడిగా క్రైస్తవుల అభ్యున్నతి కోసం ప్రయత్నిస్తామన్నారు. ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తోందన్నారు. డివైన్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, కార్యదర్శి ఏసురత్నం పాల్గొన్నారు.

సీఐ లక్ష్మణ్ బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న సీఐ లక్ష్మణ్

అద్దంకి: బాపట్ల జిల్లా బాపట్ల డివిజన్ సంతమాగులూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా రేంజ్ కార్యాలయం నుంచి ఎం లక్ష్మణ్‌ను నియమిస్తూ పోలీసు ఉన్నతాధికారులు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో గత సీఐ బదిలీతో ఖాళీగా ఉన్న సీఐగా లక్ష్మణ్ బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పర్యవేక్షణకు ప్రాధాన్యత ఇస్తాని చెప్పారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

● జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ



హోమం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, డాక్టర్ శివప్రసాద్‌రెడ్డి

కురిచేడు: మండలంలోని దేకనకొండ ప్రజల దాహార్తి తీర్చేందుకు తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ హామీ ఇచ్చారు. దేకనకొండ కొండపై వేంచేసి ఉన్న శ్రీ యోగానంద లక్ష్మి నవనారసింహుల దివ్య ధామాన్ని ఆమె దర్శి మాజీ శాసనసభ్యుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డితో కలిసి సోమవారం సందర్శించారు. గ్రామస్తులు వెంకాయమ్మ, డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిలకు తాగునీటి సమస్య గురించి వివరించారు. అందుకు సానుకూలంగా స్పందించిన వారు సంబంధిత అధికారులతో ఎస్టిమేషన్ వేయించుకుని తమను కలవాలని సూచించారు. నూతనంగా నిర్మించిన ఆలయ ప్రతిష్ట జరిగి 41 రోజులైనందున శేషభట్టర్ గురూజీ ఆధ్వర్యంలో జరిగిన మండల అభిషేక కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి మూల విరాట్‌కు అభిషేకం చేశారు. అనంతరం జరిగిన హోమంలో పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి, కాకర్ల కృష్ణారెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కన్వీనర్ కోలా సంతోష్ కుమార్, వీరగంధం కోటయ్య, సిద్ది వెంకటరెడ్డి, మునగాల కోటిరెడ్డి, రోశయ్య, పాతకోట వెంకటరెడ్డి, చిరంజీవి, నారాయణరెడ్డి, చంద్రమౌళి, ఆరె శ్రీను పాల్గొన్నారు.



ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న డాక్టర్ శివప్రసాద్‌రెడ్డి, పక్కన వెంకాయమ్మ

కల్లబొల్లి మాటలు కాదు..చేతల ప్రభుత్వం

■ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

కురిచేడు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కల్లబొల్లి మాటలు చెప్పే ముఖ్యమంత్రి కాదని, అందరూ కలవరించేలా అభివృద్ధి పనులు చేస్తున్నారని దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గంగదొనకొండలో ఆదివారం జరిగిన శ్రీ గంగాభవాని తిరునాళ్ల సందర్భంగా సర్పంచ్ ఆసుపల్లి రామలక్ష్మమ్మ ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నిర్మించిన విద్యుత్ ప్రభపై నుంచి ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు. దేశంలో ఏ ముఖ్యమంత్రీ చేయనంతగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. చంద్రబాబులాగా కల్లబొల్లి మాటలు చెప్పి కనిపించకుండాపోయే రకం కాదని, కరోనా కష్టకాలంలో కూడా ప్రజలకిచ్చిన మాట ప్రకారం నవరత్నాలతో పాటు ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసిన నేతన్నారు. ఒకసారి ఎమ్మెల్యే కాని వారు కూడా ముఖ్యమంత్రి కావాలని కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. అమ్మ బూచేపల్లి వెంకాయమ్మ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా ఉన్నా నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారని, ఇప్పటికే నియోజకవర్గ అభివృద్ధికి రూ.పది కోట్లు ఖర్చు పెట్టామన్నారు. ఆయనతో పాటు జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి, నాయకులు కాకర్ల కృష్ణారెడ్డి, గోగులముడి లింగారెడ్డి, పాతకోట వెంకటరెడ్డి, చిరంజీవి, అంకె కృష్ణ, కోలా సంతోష్‌కుమార్, ధనిరెడ్డి వెంకటరెడ్డి, వీరగంధం కోటయ్య, చిన్ని కార్తీక్, తెల్లమేకల వెంకటేశ్వర్లు ఉన్నారు.

వైభవంగా ఆశా కాలేశా మస్తానయ్య ఉరుసు



ఆశా కాలేశా మస్తానయ్య జీవసమాధి



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

పుల్లలచెరువు: మండలంలోని కొత్తూరు గ్రామంలో సోమవారం ఆశా కాలేశా మస్తానయ్య ఉరుసును వైభవంగా నిర్వహించారు. వేకువజాము నుంచే భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. రాత్రి వేళ స్వామివారి జెండాలు, పావుకోళ్లను గుర్రం మీద గ్రామంలో ఊరేగించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామస్తులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. చుట్టుపక్కల పది గ్రామాల నుంచి ప్రజలు పాల్గొన్నారు.

రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

దొనకొండ: రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయాధికారి ఎస్.లక్ష్మీనారాయణ సూచించారు. వ్యవసాయశాఖ రైతు భరోసా దరఖాస్తుకు అవకాశం కల్పించిందన్నారు. నాలుగేళ్లలో మండలంలో వైఎస్సార్ రైతు భరోసా పథకం కింద 6,910 మంది రైతులకు వారి అకౌంట్లలో రూ.5.23 కోట్లు జమైనట్లు ఏఓ తెలిపారు.



ఈ–క్రాప్ బుకింగ్ రసీదులు అందిస్తున్న ఏఓ

ఆర్‌బీకే తనిఖీ

మండలంలోని గంగదేవిపల్లి ఆర్‌బీకేను వ్యవసాయాధికారి లక్ష్మీనారాయణ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్‌బీకేలో గత రబీ సీజన్‌లో నమోదు చేసుకున్న రైతులకు ఈ–క్రాప్ బుకింగ్ రసీదులు అందజేశారు. సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆర్‌బీకేకు వచ్చిన రైతులతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించాలని సిబ్బందికి ఏఓ సూచించారు.

పంట నమోదు ధ్రువీకరణ పత్రాలు పంపిణీ

పొదిలి రూరల్: రబీ సీజన్‌కు సంబంధించి 2022–23 సంవత్సరానికిగాను పంట నమోదు ధ్రువీకరణ పత్రాలను రైతులకు పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయాధికారి ఎస్కే జైనులాబ్దిన్ తెలిపారు. సోమవారం పొదిలి మండలంలోని కుంచేపల్లి రైతు భరోసా కేంద్రంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ.. రబీ పంటలు సాగు చేసిన 213 మంది రైతులకు ధ్రువీకరణ పత్రాలు అందజేసినట్లు తెలిపారు. పంటల బీమా పథకం, సున్నా వడ్డీ రుణాలు వర్తించాలన్నా, పంట ఉత్పత్తులు విక్రయించాలన్నా ధ్రువీకరణ పత్రాలు ఉపయోగపడతాయని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ నాయకుడు పేరం పాపిరెడ్డి, వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.



కుంచేపల్లిలో రైతులకు పంట నమోదు పత్రాలు అందజేస్తున్న ఏఓ

పేదరిక నిర్మూలనే జగనన్న లక్ష్యం



కలుజువ్వలపాడులో స్టిక్కర్ అందిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

తర్లుపాడు: రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే సీఎం వైఎస్ జగన్ లక్ష్యమని జేసీఎస్ మండల కన్వీనర్ కె.రామాంజనేయరెడ్డి పేర్కొన్నారు. సోమవారం కలుజువ్వలపాడు, మేకలవారిపల్లి, లక్ష్మక్కపల్లిలో 'మా నమ్మకం నువ్వే జగన్, జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమాన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు మందా కొండారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. పంచాయతీలో గడప గడపకూ తిరుగుతూ ప్రజా మద్దతు పుస్తకంలో అభిప్రాయాలు వివరాలు నమోదు చేశారు. అనంతరం ఇంటి యజమాని అనుమతితో జగనన్నే మా భవిష్యత్తు స్టిక్కర్లు అంటించారు. ఈ నెల 12న మార్కాపురంలో సీఎం వైఎస్ జగన్ ఈబీసీ నేస్తం సభకు హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, పార్టీ అధ్యక్షులు మురారి, వైస్ ఎంపీపీ సుజాత, ఎంపీటీసీ తిరుపతిరెడ్డి, గొల్లపల్లి సర్పంచ్ రామిరెడ్డి, పార్టీ నాయకులు వెంకటేశ్వరరెడ్డి, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

■ పొదిలి రూరల్: పొదిలి పట్టణంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం 'జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం' నిర్వహించారు. సంక్షేమ పథకాల అమలుపై ప్రజల అభిప్రాయాలను వైఎస్సార్ సీపీ నేతలు నమోదు చేశారు. అనంతరం ఇంటి యజమాని అనుమతితో 'మా నమ్మకం నువ్వే జగన్' స్టిక్కర్‌ను అతికించారు. పొదిలి, రామాపురంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కసిరెడ్డి రమణారెడ్డి, మల్లవరంలో మండల పార్టీ అధ్యక్షుడు దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, పొదిలి 8వార్డులో మాజీ కన్వీనరు జి.శ్రీనివాసులు, గూడూరి వినోదు, ఫిరోజ్, అన్నవరంలో మాదాలవారిపాలెం సొసైటీ అధ్యక్షుడు కొత్తపులి బ్రహ్మారెడ్డి, కంబాలపాడులో మాజీ ఎంపీపీ కె.నరసింహరావు, మల్లాపురంలో నరసింహం, ఏలూరులో గిరిబాబురెడ్డి, పాములపాడులో పేరం సుభాస్ చంద్రబోస్‌రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే మహిళల ఆర్థికాభివృద్ధి

పెద్దదోర్నాల: రాష్ట్రంలోని మహిళల ఆర్థికాభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని జెడ్పీటీసీ సభ్యురాలు దుమావత్ లతా చంద్రకాంత్‌నాయక్ అన్నారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని బోడేనాయక్‌తండాలో సోమవారం ఆమె పర్యటించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గంటా రమణారెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ గుండారెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో గత టీడీపీ ప్రభుత్వానికి, ప్రస్తుత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి తేడా ఏమిటో వివరించారు. అనంతరం ప్రజా మద్దతు సర్వేలో భాగంగా ప్రశ్నలడిగి పీపుల్స్ సర్వే నిర్వహించారు. అనంతరం ప్రజల అనుమతితో మా నమ్మకం నువ్వే జగనన్న స్టిక్కర్లు అంటించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల నాయకులు చంద్రకాంత్‌నాయక్, మొగల్ న్యామత్‌బేగ్, పడిదపు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

కొనకనమిట్ల: మండలంలోని గరిమినపెంట, పాతపాడు, చినమనగుండం, తువ్వపాడు, గనివానిపాడు, మంగాపురం, వెలిగండ్ల గ్రామాల్లో సోమవారం మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఇంటింటికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలను వివరించారు. మండల కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ సూరవరపు పెదవెంకటరెడ్డి, సర్పంచ్‌లు దొంతిరెడ్డి జయమ్మ చినరామిరెడ్డి, వి.మురళీకృష్ణ, ప్రకాష్, పాతకోట వెంకటరెడ్డి, ఎంపీటీసీ కె.వెంకటేశ్వర్లు, దొంతిరెడ్డి వెంకటరెడ్డి, ఉన్నం శ్రీనివాసులు, పెదరామిరెడ్డి పాల్గొన్నారు.

మా నమ్మకం నువ్వే జగన్!

తాళ్లూరు: మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని శివారాంపురంలో జగనన్నే మా తోడు కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా ఎంపీపీ తాడికొండ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ ఐ. వెంకటేశ్వరరెడ్డి, జేసీఎస్ మండ కన్వీనర్ యాడిక శ్రీనివాసరెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ హనుమంతరావు, కోటేశ్వరరావు, ఏసు, మల్కాపురం సర్పంచ్ వలి పాల్గొని గడప గడప సందర్శనంతో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు తెలియజేశారు. టీడీపీ, వైఎస్సార్ సీపీ ప్రభుత్వాల మధ్య తేడాలు వారికి తెలియజేశారు. ప్రజా మద్దతులో భాగంగా వారిని ప్రశ్నలు అడిగి అభిప్రాయాలు నమోదు చేశారు. ఇంటి యజమాని సెల్‌ఫోన్ నుంచి 82960 82960 నంబర్‌కు మిస్‌డ్ కాల్‌ను ఇప్పించారు. తర్వాత ఇంటి యజమాని అనుమతితో మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్ అంటించారు.



ఇంటి గోడకు స్టిక్కర్ అంటిస్తున్న జెడ్పీటీసీ, వైఎస్సార్ సీపీ నాయకులు



పొదిలిలో స్టిక్కర్లు పంపిణీ చేస్తున్న సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు



ఓ ఇంటికి స్టిక్కర్ అంటిస్తున్న ఎంపీపీ తాడికొండ శ్రీనివాసరావు



పాతపాడులో సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న నాయకులు

వలంటీర్లకు నియామక ఉత్తర్వులు

కొమరోలు: నూతనంగా నియమితులైన గ్రామ వలంటీర్లకు ఎంపీపీ కామూరి అమూల్య స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నియామక పత్రాలు సోమవారం అందజేశారు. మండలంలో ఖాళీగా ఉన్న గ్రామ వలంటీర్ పోస్టులకు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గత వారంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూలో ఎంపికైన ఐదుగురు వలంటీర్లకు ఎంపీపీ కామూరి అమూల్య, ఎంపీడీవో నరసయ్య నియామక పత్రాలు అందజేశారు. ఎంపీపీ అమూల్య మాట్లాడుతూ వాలంటీర్లు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ ప్రభుత్వ పథకాలను అర్హులైన పేదలకు అందించాలని సూచించారు. తాటిచెర్ల ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి, ఏఓ శ్రీనివాస కుమార్ పాల్గొన్నారు.



వలంటీర్లకు నియామక పత్రాలు అందజేస్తున్న ఎంపీపీ అమూల్య

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

కొనకనమిట్ల: మహిళలు అన్ని రంగాల్లో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కొనకనమిట్ల గ్రామ సచివాలయ కార్యదర్శి కె.రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎస్సీ కాలనీలో అసిస్ట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం సభ్యులు కె.లీలావతి, కృష్ణారెడ్డి, రమణయ్య, శ్రీను, కుట్టు మిషన్ శిక్షకురాలు బాలఅంకమ్మ, కాలనీ వాసులు పాల్గొన్నారు.



కుట్టు మిషన్ శిక్షణను ప్రారంభిస్తున్న కార్యదర్శి

విత్తన గుళికలతో బహుళ ప్రయోజనాలు

తాళ్లూరు: ప్రకృతి వ్యవసాయంలో ఐదు అంతస్తుల పంటల విధానాన్ని అమలు చేసే ప్రక్రియలో భాగంగా రుతుపవనాలకు ముందు విత్తన గుళికలు చల్లు విధానంతో బహుళ ప్రయోజనాలు ఉన్నాయని మండల వ్యవసాయాధికారి ప్రసాదరావు, ప్రకృతి సాగు మండల ఇన్‌చార్జి నరసింహులు అన్నారు. క్షేత్రీయ పర్యటనలో భాగంగా తూర్పుగంగవరంలో 15 రకాల విత్తనాలకు జీజామృతం, బూడిత పొడరు కలిపి తయారు చేసిన విత్తన గుళికల ప్రయోజనాలు వివరించారు. డ్రై సోయింగ్‌లో భాగంగా చిరుధాన్యాలు, పప్పు ధాన్యాలు, సుగంధ ద్రవ్యాలు పచ్చిరొట్ట విత్తనాలను, ఐదు జాతుల విత్తనాలను, 20 రకాల జొన్నలు, సజ్జలు, రాగులు తదితర విత్తన గుళికలు తయారు చేశారు. ఐసీఆర్పీలు మురళి, మౌనిక, నరేష్, రవి పాల్గొన్నారు.



ప్రదర్శిస్తున్న విత్తన గుళికలు

సీఐ సుధాకర్ సౌమ్యశీలి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఉడుముల

పొదిలి: పోలీసు అధికారుల్లో సీఐ సుధాకర్‌కు సౌమ్యుడనే పేరుందని మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి కొనియాడారు. పొదిలిలో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన సీఐ యు.సుధాకర్‌ను స్థానిక దర్శి రోడ్డులోని కళ్యాణ మండపంలో ఘనంగా సన్మానించారు. దర్శి డీఎస్పీ నారాయణస్వామి రెడ్డి మాట్లాడుతూ.. కేసులను చాకచక్యంగా పరిష్కరించడంలో సీఐ సుధాకర్ పేరుపొందారన్నారు. అనంతరం పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమలో సీఐ రాఘవేంద్ర, ఎస్సైలు మల్లికార్జున, శ్రీహరి, దీపిక తదితరులు పాల్గొన్నారు.

ఆ ప్రాంతం మా పరిధి!

కురిచేడు: గుండ్లకమ్మ ఒడ్డు కొండపై ఉన్న బౌద్ధక్షేత్రం తమ ఇలాకా లోనిదని మండలంలోని పడమర కాశీపురం వైఎస్సార్ సీపీ నాయకుడు సాదం నాసరయ్య, సదా ఫౌండేషన్ డైరెక్టర్ ముక్తిపూడి కిరణ్‌బాబులు తహసీల్దార్ నాగూల్‌మీరాకు సోమవారం వినతిపత్రం అందజేశారు. పడమర కాశీపురం పంచాయతీ పరిధిలోని జగన్నాథపురం బేచరాకు రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబర్ 77లోని బౌద్ధ స్థూపం తమ పంచాయతీ లోనిదని, అయితే దొనకొండ మండలం చందవరం బౌద్ధక్షేత్రంగా ప్రస్తుతం పిలవడమే కాకుండా జిల్లా అధికారులు కూడా బౌద్ధక్షేత్రం సందర్శన సందర్భంగా దొనకొండ మండలం అధికారులకు సమాచారం ఇస్తున్నారని వారు ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం

గిద్దలూరు రూరల్: పట్టణంలోని వివేకానంద కళాశాల 1983–88 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు సోమవారం మండలంలోని కె.ఎస్.పల్లె గ్రామానికి చెందిన మచ్చా సింధూ అనే విద్యార్థినికి రూ.30 వేల ఆర్థిక సాయం అందజేశారు. పూర్వ విద్యార్థి, రిటైర్డ్ ఏఎస్ఐ జె.కాశయ్య పదవీ విరమణ సందర్భంగా పేదరికంలో ఉన్న విద్యార్థిని గుర్తించి విద్యకు అవసరమైన నగదు అందజేశారు. పూర్వ విద్యార్థులు తులసిబాబు, హనుమంతారెడ్డి, సుబ్బారాయుడు, ప్రసాద్, రంగస్వామిరెడ్డి ఉన్నారు.

బాధితుడికి ఆర్థిక సాయం

కొమరోలు: మండలంలోని సర్వీరెడ్డిపల్లెకు చెందిన సుబ్బయ్యకు గిద్దలూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకులు కామూరి రమణారెడ్డి 25 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఇటీవల రహదారి ప్రమాదంలో తీవ్రంగా గాయపడి వైద్యశాలలో చికిత్స పొందిన అనంతరం తన స్వగ్రామంలో సుబ్బయ్య విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఈ విషయం తెలుసుకున్న రమణరెడ్డి సోమవారం సుబ్బయ్య ఇంటికి వెళ్లి పరామర్శించి వైద్య ఖర్చుల కోసం 25 వేల రూపాయలు అందజేశారు. కుటుంబ సభ్యులతో ఆర్థిక పరిస్థితి గురించి మాట్లాడి భరోసా ఇచ్చారు.



నగదు అందజేస్తున్న రమణారెడ్డి

గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ

త్రిపురాంతకం: ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన ద్వారా గర్భిణులకు పౌష్టికాహారం అందిస్తున్నట్లు ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి తెలిపారు. త్రిపురాంతకం మండలం దూపాడు పీహెచ్‌సీలో సోమవారం పౌష్టికాహారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకుడు రహమాన్, అంగన్‌వాడీ, వైద్య సిబ్బంది, గర్భిణులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల అందజేత



బహుమతులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ తులశమ్మ

బేస్తవారిపేట: తెలుగు పద్య పోటీలను కంభానికి చెందిన తెలుగు పండిట్ సరోజ సహకారంతో యూటీఎఫ్ ఆధ్వర్యంలో శ్రీరామ నవమి పండగ సందర్భంగా నిర్వహించారు. కంభం, బేస్తవారిపేట, అర్థవీడు మండలాల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బహుమతులు అందజేశారు. విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని, ఉన్నత లక్ష్యం చేరే వరకు పట్టుదలతో ముందుకు సాగాలని పలువురు నాయకులు కోరారు. కంభం ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ, ఎంఈఓ జింకా వెంకటేశ్వర్లు, యూటీఎఫ్ జిల్లా, మండల నాయకులు ఐవీ రామిరెడ్డి, సునీల్, వీరారెడ్డి, రామ్‌కుమార్, తిరుపతిరెడ్డి, డి.ఖాశీం, లక్ష్మీరెడ్డి, పీవీ రాజశేఖర్, రాజశేఖరరెడ్డి, నాగేశ్వరరావు, వెంకట్రావ్, మండల ఉపాధ్యక్షుడు డి.ఖాజామీయా పాల్గొన్నారు.